క్లుప్తంగా

వీధి నాటకాలను ప్రోత్సహించాలి

పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ: వీధి నాటకాలను ప్రోత్సహించాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి వీధి నాటకాన్ని ఆయన వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రాచీన కళలను కాపాడేందుకు గ్రామస్తులు వీధి నాటకాలను నిర్వహించడం ఆనందంగా ఉన్నారు. ఈ సందర్భంగా కళాకారులకు ప్రోత్సాహకంగా రూ.30వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం

ముగిసిన ప్రతిష్ఠాపన ఉత్సవాలు



సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనం

ధారూరు: మండల కేంద్రంలో మూడురోజులుగా కొనసాగిన విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు శుక్రవారంతో ముగిసాయి. గణపతి, సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి దేవతా విగ్రహాలతో పాటు ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజలను రుత్వికులు మంత్రోచ్ఛరణ నడుమం ఘనంగా కొనసాగాయి. చివరి రోజు స్వామివార్ల అభిషేకాలు, అలంకారం, అర్చన, మహా మంగళహారతి పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణం వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు చంద్రమౌళి, గ్రామస్తులు సంజీవ్‌కుమార్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తాం

బీఆర్‌ఎస్ నాయకుడు శ్యాంప్రసాద్

యాలాల: మండల పరిధిలోని రాఘవపూర్ శివారులో నిర్వహిస్తున్న పీఎంఆర్ క్రికెట్ టోర్నీ కొనసాగుతోంది.మండల స్థాయిలో జరుగుతున్న ఈ టోర్నీకి వివిధ గ్రామాల జట్లు పాల్గొంటున్నాయి. టోర్నీలో గెలుపొందిన జట్టుకు రూ.50వేలు, రన్నరప్ జట్టుకు రూ.25వేలు బహుమతిగా ఇవ్వనున్నారు. శుక్రవారం క్రికెట్ పోటీలను బీఆర్‌ఎస్ యువ నాయకుడు సిద్రాల శ్యాంప్రసాద్ తదితరులు హాజరై వీక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పరిగి: పట్టణ కేంద్రానికి చెందిన వినోద్‌కుమార్ అనారోగ్యంతో చికిత్స పొందాడు. ఆయన సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.2లక్షల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముకుంద, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల అనిల్‌రెడ్డి బాధితుడికి కలసి బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మునీర్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లారీలు వస్తలేవు... ధాన్యం కొంటలేరు

చౌడాపూర్ రైతువేదిక వద్ద కాంగ్రెస్ నేతల నిరసన



తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

కుల్కచర్ల: ధాన్యాన్ని కాంటా వేయకుండా ఎక్కువకాలం నిల్వ ఉంచుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లారీలు రాక ధాన్యాన్ని కొనుగోళ్లు చేయకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాలవద్దే పడిగాపులు కాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారుర. ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తహసీల్దార్ అశోక్‌కుమార్ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, యాదయ్య, మాసయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా కన్వీనర్‌గా నరేష్

షాద్‌నగర్: బీజేపీ ఎస్సీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన నరేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం మొయినాబాద్‌లో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు రమేష్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.



అనంతగిరి: క్యాంపు కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్



తాండూరు: క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



పరిగి: క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



మోమిన్‌పేట: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ

అంబరాన్నంటిన ఆవిర్భావం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. రాష్ట్ర ఏర్పాటు స్వప్నం సాకారమై పదేళ్లకు అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలకు పిలుపునిచ్చింది. దీంతో జిల్లా అంతా శోభాయమానంగా మారింది. శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు అమరులను స్మరించుకుని జాతీయ జెండా ఎగురవేశారు.



దోమ: బాస్‌పల్లి పాఠశాలలో..



కొడంగల్ రూరల్: టేకుల్‌కోడ్ రైతువేదిక వద్ద..



పెద్దేముల్: తహసీల్దార్ కార్యాలయంలో..



అనంతగిరి: జెడ్పీ కార్యాలయంలో సునీతారెడ్డి



అనంతగిరి: ఎస్పీ కార్యాలయంపై ఎస్పీ కోటిరెడ్డి



తాండూరు: సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రమేశ్ మహరాజ్



పూడూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



బషీరాబాద్: తహసీల్దార్ కార్యాలయం వద్ద



బంట్వారం: సహకార సంఘం వద్ద..



యాలాల: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా తదితరులు



పరిగి: జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ హరిప్రియ



దౌల్తాబాద్: విద్యుత్ కార్యాలయంలో..



తాండూరు రూరల్: ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ అనితగౌడ్, తదితరులు



ధారూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ..



మున్సిపల్ కార్యాలయంలో వేడుకలు



రేవంత్‌రెడ్డి నివాసంలో..



బొంరాస్‌పేట: ఠాణాలో పోలీసులు



వికారాబాద్ అర్బన్: జెండావిష్కరిస్తున్న మంజుల



ధారూరు: పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్..



తాండూరు: పట్నం మహేందర్‌రెడ్డి నివాసం వద్ద



తాండూరు: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

పంట సాగులపై చర్చలకు రైతువేదికలు

కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్: పంట సాగు, ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న పథకాలపై చర్చించాలని కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని కుదురుమళ్ల, నందారం, బిచ్చాల గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి రైతు బంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టి అన్నదాతలను ఆదుకుంటుందన్నారు. ప్రతీ క్లస్టర్‌కు రైతువేదికను నిర్మించి రైతులకు అధికారులు అందుబాటులో అన్ని విధాలుగా సహాయపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మహిపాల్, ఎంపీపీ విజయ్‌కుమార్, సర్పంచ్‌లు అనిత, ఎంపీటీసీ సభ్యుడు జనార్ధన్‌గౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మొహన్‌రెడ్డి తదితరులున్నారు.



రైతువేదిక ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సమన్వయంతో విజయవంతం చేద్దాం

మండల వ్యవసాయాధికారిణి పద్మావతి

బొంరాస్‌పేట: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించే రైతు సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారిణి పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుంకిమెట్ల తదితర గ్రామాల్లో ఎంపీడీఓ పాండు, ఏఈఓలు తెలంగాణ రైతు సంక్షేమ దినోత్సవం గురించి రైతులకు వివరించారు. అన్ని క్లస్టర్ గ్రామాల్లో రైతు వేదికల వద్ద నిర్వహించే సమావేశాలకు హాజరై విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను లబ్ధిపొందుతూ అభివృద్ధి సాధించాలన్నారు. రైతులకు కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తిరుపతయ్య, అంజిలయ్య, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులంతా హాజరవ్వాలి

బంట్వారం: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే రైతు దినోత్సవం విజయవంతమవుతుందని ఎంపీపీ ప్రభాకర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ ఏర్పాట్లపై శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం 9గంటల వరకు రైతులంతా రైతువేదికలకు వద్దకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, ఎంపీడీఓ బాలయ్య, ఎంపీఓ విజయకుమార్, ఏఓ సంధ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు ఖాజాపాష ,ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



బంట్వారం: మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్

సోనియాగాంధీతోనే రాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది



దౌల్తాబాద్: అంబేద్కర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నేతల క్షీరాభిషేకం



అనంతగిరి: పాలాభిషేకం చేస్తున్న ప్రసాద్‌కుమార్

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి

కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ భవిష్యత్‌ను పట్టించుకోకుండా ప్రజల మనోభావాలను గౌరవిస్తూ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధీ కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి బ్లాక్-2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కుల్కచర్ల ఎంపీటీసీ సభ్యుడు ఆనందం, నాయకులు సోమలింగం, భాస్కర్, ఎల్లయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను గుర్తించే రాష్ట్ర ఏర్పాటు

దౌల్తాబాద్: ఏపీలో పార్టీ నష్టపోతుందని తెలిసినా.. అమరులను త్యాగాలను గుర్తించిన సోనియా ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, సత్యపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఆమె చలువతోనే ప్రత్యేక రాష్ట్రం

అనంతగిరి: సోనియాగాంధీ చలువతోనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులుాల్గొన్నారు.



కుల్కచర్ల: సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు





బొంరాస్‌పేట: కాంగ్రెస్ నాయకుల సంబరాలు